**Special Stories**

## సర్వజిత్ సిలికానాంధ్ర..!

Page: 3



సిలికానాంధ్ర ఈ ఉగాదిని పురస్కరించుకుని ప్రవాస తెలుగు చరిత్రలో మరో కొత్త అధ్యాయానికి తెరతీసింది. తెలుగువారి పిల్లలకు తెలుగులో అక్షరాస్యతను, ఆపై ప్రతిభ పెంపొందించే సదాశయంతో వారాంతపు పాఠశాలను 'మనబడి' అన్న పేరుతో నిర్వహించడానికి సన్నాహాలు చేస్తోంది. అందులో భాగంగా త్వరలో ప్రారంభమవబోయే 'మనబడి' విద్యార్థులకు దేవగురువు బృహస్పతులవారి సమక్షంలో ఉగాది రోజు వారి తల్లిదండ్రులచే పిల్లలకు అక్షరాభ్యాసం నిర్వహించింది.

కూచిభొట్ల ఆనంద్ నేతృత్వంలోని బృందం గత కొన్ని నెలలుగా శ్రమించి తయారు చేసుకుంటున్న పాఠ్య ప్రణాళికను అనుసరించి వచ్చేవారం నుండి తరగతులు ప్రారంభించడానికి ఈ ఉగాదినాడు 'ఓనమ'లు దిద్దించి శ్రీకారం చుట్టింది సిలికానాంధ్ర. సుమారు 150 మంది పిల్లలు విద్యార్థులుగా నమోదు చేసుకున్నారని, పాఠ్య ప్రణాళిక అత్యున్నత ప్రమాణాలకనుగుణంగా తయారయిందని, మనబడి నిర్వాహకులు కిషన్ రావు, తిరుమల శ్రీనివాసరావు, వల్లి, శంకర్ తూములూరు, రాజు తెలిపారు. తెలుగు విశ్వవిద్యాలయం తరుఫున శ్రీమతి ఆవుల మంజులత తమ దూరవాణి సందేశంలో 'సిలికానాంధ్ర నిర్వహించబోతున్న 'మనబడి'కి సంపూర్ణ సహకారం అందిస్తామని, ప్రవాసంలో జరుగుతున్న ఈ గొప్ప కార్యక్రమం ఎంతో అభినందనీయం' అని అన్నారు.

పైగా సాయంత్రం 5గంటలకు ఘనాపాఠి మారేపల్లి వెంకట శాస్త్రి వేద పఠనంతో ఉత్సవ కార్యక్రమం ప్రారంభమయ్యింది. షీలా సర్వా నిర్వహణలో పిల్లలు స్వాగత గానాలాపనతో పండుగ వాతావరణాన్ని కల్పించారు. అటుపై ఉత్సవంలో భాగంగా కవిసమ్మేళనానికి కార్యదర్శి తల్లాప్రగడ రావు కవులను వేదికపైకి ఆహ్వానించారు. సిలికానాంధ్ర అధ్యక్షుడు విస్సంరాజు శ్రీఫణి ఆహూతులను స్వాగతిస్తూ, ప్రకృతి తనలో వచ్చే మార్పులను చూసి మురిసిన క్షణాలను పండుగ చేసుకునే ఈ సమయం మన జీవితాల్లో నిత్యం నూతనత్వం వెల్లివిరియడానికి సంసిద్ధులవుదామని ఆకాంక్షించారు.

Pages: -1- -2- 3 -4- -5-